# మెదక్ సిద్దిపేట సంగారెడ్డి



ఆదివారం 12 అక్టోబర్ 2025 పేజీలు : 10

## విద్యుత్ సరఫరాలో అంతరాయం



చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా ఆదివారం (12.10.2025) తూప్రాన్ మండల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తూప్రాన్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏడిఈ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు, విద్యుత్ ఉండదని అన్నారు.

## దారుణం...మహిళను చెట్టుకు కట్టేసి వివస్త్రను చేసి అత్యాచారం

గుర్తుతెలియని వ్యక్తులు మహిళను వివస్త్రను చేసి చెట్టుకు కట్టేసి అత్యాచారానికి పాల్పడి బండరాయికి కట్టేసి దుండగులు పరారైయ్యారు. ఈ సంఘటన శనివారం కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి శివారులోని గాలి అనిల్ కుమార్ వెంచర్ లో వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ మండలం జాన్కంపల్లి సంగాయిగూడ తండాకు చెందిన గిరిజన మహిళ కాట్రోత్ కమ్లా, అదే తాండ కు చెందిన రజిత తో కలిసి కూలి పని కోసం మెదక్ శుక్రవారం ఉదయం ఇంటి నుండి వెళ్లారు.



## గ్రామ సమస్యలను విస్మరించిన పంచాయతీ సెక్రటరీ

- మురికి కాలువలు శుభ్రం చేసుకున్న కాలనీవాసులు
- మురికి కాలువలు శుభ్రపరిచే పంచాయతీ
- సిబ్బంది కొనుగోలు కేంద్రాలలో
- పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు చెప్పిన పట్టించుకోని వైనం
- కాలనీలో పేరుకుపోయిన మురుగు కాలువలు
- రోగాల భారీన పడుతున్న ప్రజలు
- గ్రామ సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు

గ్రామంలో మురికి కాలువలు తీయక దుర్వాసన తీవ్రంగా వస్తుందని దీంతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ తమ మురికి కాల్వలను స్వయంగా తామే తొలగించుకుంటున్నామని వాపోయారు





# చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ తనిఖీలు

**చేగుంట మెదక్ (ప్రజాజ్యోతి) 11 అక్టోబర్ :** జిల్లాలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న వైద్యసేవలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పీహెచ్‌సీని తనిఖీ చేయడంతోపాటు అక్కడ రోగులకుఅందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. దవాఖాన లో ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు, రోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలాచూసుకోవాలన్నారు. గత నెలలో ఈ పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని డెలివరీ లు అయ్యాయి, అవి ఏ ఆసుపత్రులలో అయ్యాయో అని ఆరాతీశారు.పల్లె దవాఖాన



లో పరిశుభ్రంగా ఉంచుకోవడం , వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించడం లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కంకోల్ హాస్టల్ లో గల సమస్యలను పరిష్కరించాలి.





బితెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్. మునిపల్లి అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):ముని పల్లి మండల పరిధిలోని కంకోల్ లో గల బాలుర వసతి గృహంలో గల సమస్యలను ప్రభుత్వము పరిష్కరించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ డిమాండు చేస్తున్నారు. శనివారము రోజున హాస్టల్ ను ఆయన సంధర్శించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో సుమారు వంద మంది విద్యార్థులు ఉన్నారని చెప్పు తున్నప్పటికి సందర్శించిన సమయములో కేవలము 56మంది విద్యార్థులు మాత్రమే ఉండటము యేమిటని ప్రశ్నించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనము అందించటం లేదని కూరగాయలు, ఆకుకూరలు,పప్పులు తదితర వాటిని అందించటం లేదని అన్నారు. కేవలము కిలో టమాటలు, ఆర్థ కిలో పచ్చి మిరపకాయలు మాత్రమే స్టోర్ రూంలో ఉన్నాయని తెలిపారు. లైబ్రరీ లో సరైన పుస్తకాలు, న్యూస్ పేపర్లు కూడా విద్యార్థులకు అందుబాటులో లేవన్నారు. వర్షము కురుస్తే గధులన్ని ఉరుస్తున్నాయని విద్యార్థులు చెప్పుతున్నారని తెలిపారు. త్రాగునీటి సమస్య ఉందని, తెలిపారు. విద్యార్థుల కు తగిన సౌకార్యాలను కల్పించేందుకు లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నప్పటికీ అవి సంభందిత కాంట్రా క్టర్ లు , ప్రజాప్రతినిధులు కుమ్మక్కై కాజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డెన్ కూడా విధి నిర్వహణ సక్రమంగా చేయాలని అన్నారు. విద్యార్థులు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను. ఫోటోలు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**పటాన్ చెరు /ప్రజాజ్యోతి** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకందరికీ వరంలా మారిందని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. ఈ మేరకు జనగామ జిల్లా కు చెందిన జూల స్రవంతి రూ. రూ. 37 వేలు ఎమ్మెల్సీ అంజిరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మంజూరు కాగా.. లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు.. తాను జనగామ జిల్లా పర్యటన సందర్బంగా తన దృష్టికి స్థానిక కార్యకర్తలు సమస్య తీసుకురాగా.. వెంటనే సాయం అందించమన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకంతో పేదలకు కార్పొరేట్ దవాఖానల్లో అత్యుత్తమ వైద్యం అందుతుందన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. బీజేపీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## ఘనంగా బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు




**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్11** మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు రైలాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజులు పురస్కరించుకొని వెంకట్రావుపేట్ గేటు వద్ద శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శ్రీనివాస్ గౌడ్ శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి రాములు ఉపాధ్యక్షులు పోచగౌడ్, ,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోర్ర శీను నాయక్ ,మహేందర్ నాయక్, మాజీ సర్పంచ్ సంజీవులు ,నాయి సత్యనారాయణ, అల్మాయిపేట శ్రీనివాస్, కుమార్ గౌడ్, కుమ్మరి సుధాకర్, ప్రవీణ్ , తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



**వెల్దుర్తి ప్రజా జ్యోతి అక్టోబర్ 11** వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన చాకలి వికాస్ అనారోగ్యానికి గురికాగా, ఆయన చికిత్స కోసం రూ. 2 లక్షల రూపాయలను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వికాస్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేస్తున్న పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న డి.ఓంప్రకాష్ .




**కల్హే ర్. 11. అక్టోబర్ ట(ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో ప్రజా సేవకుడు ప్రజాబంధు. ఆత్మబైర్య నింపే రక్త దాత అయినటువంటి డి ఓం ప్రకాష్ సామాజిక సంఘ సేవకునికి డాక్టర్ వర్తించడం అభినందనీయం నారాయణఖేడ్ మారుమూల ప్రాంతం నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజానికి సేవ చేస్తున్న ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డి. ఓంప్రకాష్ ని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డుతో సత్కరించింది. ఓంప్రకాష్ బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు, మానవ హక్కుల పరిరక్షణ, మరియు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో మంచి పేరు సంపాదించారు. ఆయన సేవలను గుర్తించి, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్, తెలంగాణ రాష్ట్రం తరపునసిద్దు పేరును నామినేట్ చేసిన తెలంగాణ స్టేట్ చైర్మన్ నవోదయ సిద్దు మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ డా. డిగ్గే బాబు ధన్యవాదాలు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

-ఎస్సై పోచయ్య

రేగోడ్ ప్రజా జ్యోతి (11 అక్టోబర్): ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పోచయ్య తెలిపారు.మండల కేంద్రంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా వాహనం నడిపినా,నంబర్ ప్లేట్ తొలగించినా ఇకపై కేసులు నమోదు చేస్తామన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని, మృతుడిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు.వాహన యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే యజమానులపై కేసు నమోదు చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారీతన వాహన నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలానా నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నెంబర్‌తో పాటు తప్పుడు నంబర్లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారని, అయా నెంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్షరాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయన్నారు. నంబర్ ప్లేట్ గుర్తించకుండా, నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారన్నారు. వాహనా తనిఖీల్లో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ




మధ్య కాలంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్‌లు, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా తనిఖీలను నిరంతరం నిర్వహిస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారితో ఈ రోజు నుంచి మద్యం సేవించి వాహనాలు నడపమని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి లంచాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి రెండో సారి పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఓవర్‌స్పీడ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పెంటయ్య, పోలీస్ సిబ్బంది వాహనదారులు ఉన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్త వహించాలి

-ఎస్సై పోచయ్య

రేగోడ్ ప్రజా జ్యోతి (11 అక్టోబర్):- మండల కేంద్రమైన రేగోడు లోనే స్థానిక గాంధీ విగ్రహం వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు స్థానిక ఎస్సై పోచయ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం



చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్‌నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్కంటి వినోద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 11:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామ పరిధిలోని మధిర గ్రామమైన సర్పాపురం గ్రామానికి చెందిన రాగుల భవాని అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఎల్కంటి వినోద్ ముదిరాజ్ తన సొంత నిధుల నుండి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది,అదేవిధంగా గుండ్లపల్లి గ్రామానికి చెందిన పింజర్ల నర్సింలు కూడా తన వంతుగా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు వెయ్యి రూపాయల కిరాణం బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్,బాదారి మల్లారెడ్డి, గొల్ల స్వామి. సిద్ధు. మహేష్. రాజు



గోపాల్. శివ. లక్ష్మారెడ్డి. పాన గారి నాగేష్. సత్తిబాబు. శివకుమార్. చింతల రామచందర్ నర్సింలు. పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తులపై విద్యుత్ నిలిపివేత...



**మనోహరాబాద్, అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి)** మండలంలోని ఆదివారం,ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు 33 కాళ్లకల్ ఇండస్ట్రీస్ ఫీడర్ 33 సీతారామ దర్లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది 33/11 కేవీ ముప్పిరెడ్డిపల్లి, సబ్ స్టేషన్ పరిధిలో పారిశ్రామిక వాడలో చెట్ల కొమ్మలు తొలగించబడును అలాగే మరమ్మత్తులు చేయుట కొరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. విద్యుత్ శాఖ టీజీఎస్‌పీడీసీఎల్, కళ్ళకల్, ఏఈ రాజ్ కుమార్, తూప్రాన్, ఏడిఈ శ్రీనివాస్, తెలిపారు.

## బంగారు నంది అవార్డు అందుకున్న రాజీపేట నాగేష్ ముదిరాజ్

**మక్ష్ గ్లోబల్ పౌండేషన్ ఆధ్వర్యంలో నంది అవార్డు అందజేత,,**




**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 11:** మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన జర్నలిస్ట్ అక్షరవిజేత పత్రిక విలేకరి రాజీపేట నాగేష్ ఉత్తమ జర్నలిస్ట్ గా బంగారు నంది అవార్డు ను అందుకున్నారు.శుక్రవారం మక్ష్ గ్లోబల్ పౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారకరామారావు కళా ప్రాంగణం లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు దంపతుల చేతుల మీదుగా జర్నలిస్ట్ నాగేష్ కు ఉత్తమ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రతి నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎనలేని కృషి చేసిన జర్నలిస్టు సేవలను గుర్తించిన మక్ష్ గ్లోబల్ పౌండేషన్ ఉత్తమ అవార్డులను అందించడం అభినందనీయమని అన్నారు.అవార్డు అందుకోవడమంటే మరింత బాధ్యతలు పెరిగినట్లేనని అందుకు అనుగుణంగా ప్రజల అవసరాలను గురించి వార్త కథనాలను తయారు చేయాలనీ సూచించారు. బంగారు నంది అవార్డు గ్రహీత రాజీపేట నాగేష్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం తనకేంతో సంతోషంగా ఉందని, అవార్డు అందించిన మక్ష్ గ్లోబల్ పౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ పౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్ చర్లపల్లి,ఫౌండర్ కాజా సాబ్,ప్రెసిడెంట్ మా టీవీ బిగ్ బాస్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్, అక్షర విజేత పేపర్ ఎడిటర్ డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలను విస్మరించిన పంచాయతీ సెక్రటరీ

మురికి కాలువలు శుభ్రం చేసుకున్న కాలనీవాసులు

మురికి కాలువలు శుభ్రపరిచే పంచాయతీ

సిబ్బంది కొనుగోలు కేంద్రాలలో

పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు చెప్పిన పట్టించుకోని వైనం

కాలనీలో పేరుకుపోయిన మురుగు కాలువలు

రోగాల భారీన పడుతున్న ప్రజలు

గ్రామ సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు





**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్11** గ్రామంలో మురికి కాలువలు తీయక దుర్వాసన తీవ్రంగా వస్తుందని దీంతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ తమ మురికి కాల్వలను స్వయంగా తామే తొలగించుకుంటున్నామని వాపోయారు పంచాయతీ సెక్రటరీకి ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామంలో శనివారం గ్రామ బీసీ ముదిరాజ్ కాలనీ వాసులు తమ ఇండ్ల ముందు మురికి కాలువలను శుభ్రం చేసుకున్నారు ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు వినిపించిన పట్టించుకోవడంలేదని మగా పోయారు మురికి కాలువలు నిండి దుర్గంధ వాసన వస్తుందని దీంతో రోగాల పంచాయతీ సిబ్బందితో కొనుగోలు కేంద్రాల వద్ద పనులు చేస్తున్నారని తెలిపారు గ్రామ సమస్యలు చెప్తే పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు వెంటనే అధికారులు సంబంధించి గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని కా లనీవాసులు విజ్ఞప్తి చేశారు బీ సీ కాలనీ వాసులు గాండ్ల రమేష్ , గాండ్ల విట్టల్ , బర్ల వెంకటేష్ ,పాము సత్తవ్వ ,గాండ్ల దుర్గమ్మ ,పాము మమత ,గాండ్ల మాధవి ,బర్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# మహంకాళి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న

– ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మహంకాళి అమ్మవారి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమానికి పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శనివారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయం ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, నర్రా బిక్షపతి, ప్రకాష్ రావు, నరసింహ రెడ్డి, మాణిక్ ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు వేగవంతం,,

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 11:** ఇటీవలి భారీ వర్షాల కారణంగా సింగూరు జలాలు విడుదల కావడంతో మంజీరా నది తీరంలో ఉన్న ప్రధాన పైప్‌లైన్ లీకేజీ కారణంగా మిషన్ భగీరథ ద్వారా నర్సాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి హైదరాబాద్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఆవుల రాజిరెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి, నీటి సరఫరా సమస్యను పరిష్కరించేందుకు జిల్లా ఇంజనీర్-ఇన్‌చీఫ్ కృపాకర్ రెడ్డి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. తదనంతరం సంబంధిత శాఖాధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పర్యవేక్షణలో మరమ్మత్తు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.నర్సాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా త్వరలోనే పునరుద్ధరించబడుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.



# విద్య వినయం వినమ్రత కలిగిన విద్యను తమ సమాజాభివృద్ధికి ఉపయోగపడేలా కృషి చేయాలి .

సంగ్రామ్ మహారాజ్




**కల్హే ర్. 11. అక్టోబర్ట ప్రజా జ్యోతిఊ** సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంఘ మహారాజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నేర్చుకున్న విద్య సమాజాభివృద్ధికి ఉపయోగపడాలని అలాగే విద్యనేర్పిన బడిని, తల్లిదండ్రులను, గురువులను మరువరాదని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి, అఖిల భారత సాధుసం తుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహారాజ్ అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో 2008-2009 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు జన్మనిస్తారు, గురువులు మార్గనిర్దేశకులు అవుతారన్నారు. సరస్వతీ శిశుమందిరాలు దేశ సంస్కృతిని కాపాడడమే కాకుండా విద్యార్థులకు సంస్కారాన్ని అందిస్తున్నాయన్నారు. నారాయణఖేడ్లో దాదాపు నాలుగు దశాబ్దాలుగా శిశుమందిర్ సేవలు అందుతున్నాయన్నారు. ఈ శిశుమందిర్లో చదివిన అనేక మంది ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ సమాజంలో గుర్తింపు పొందుతున్నారన్నారు. పూర్వ విద్యార్థులు, విద్యనేర్చిన ఆచార్యులకు సన్మానం చేయడం, పాఠశాల అభివృద్ధి కోసం సహకరిం చడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ పూర్వ ప్రధానాచార్యులు, ఆచార్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా ప్రాణాలను కాపాడిన డైల్ 100 కాల్

జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 11 :** హవెలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగసాన్ పల్లి నుండి డయల్ 100 కి కాల్ వచ్చింది. సమాచారం ప్రకారం, జ్యోతి అనే మహిళ తన ఇంటిలో ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంటుందని సమాచారం అందించారు. తక్షణమే, వరప్రసాద్ (లడ్డు), జయానంద్, రమేష్ ముగ్గురు 5 నిమిషాల్లో సంఘటన స్థలానికి చేరుకున్నారు. వరప్రసాద్ (లడ్డు) హోం గార్డు వెంటనే స్పందించి గడ్డపార ద్వారా ఇంటి తలుపులను పగలగొట్టి, తక్షణమే మహిళ కు సిపిఆర్ చేసి, వరప్రసాద్ మరియు జయానంద్ మరియు రమేష్ సహకారంతో మహిళను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఎస్పీ ఆదేశాల మేరకు ఎసై . నరేష్ కూడా ఆసుపత్రికి వెళ్లి ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు . ఈ అత్యవసరమైన, వేగవంతమైన స్పందన వల్ల మహిళ ప్రాణాలను కాపాడినందుకు జిల్లా ఎస్పీ వరప్రసాద్(లడ్డు), జైయానంద్, రమేష్ ను అభినందించారు.



# దారుణం...మహిళను చెట్టుకు కట్టేసి వివస్త్రను చేసి అత్యాచారం

బండరాయికి కట్టేసి పరారైన దుండగులు
పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు
అపస్మారక స్థితిలో ఉన్న మహిళను రక్షించి
ఆసుపత్రికి తరలించిన పోలీసులు



**కొల్చారం (ప్రజాజ్యోతి), అక్టోబర్ 11 :** గుర్తుతెలియని వ్యక్తులు మహిళను వివస్త్రను చేసి చెట్టుకు కట్టేసి అత్యాచారానికి పాల్పడి బండరాయికి కట్టేసి దుండగులు పరారైయ్యారు. ఈ సంఘటన శనివారం కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి శివారులోని గాలి అనిల్ కుమార్ వెంచర్ లొ వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ మండలం జాన్కంపల్లి సంగాయిగూడ తండాకు చెందిన గిరిజన మహిళ కాట్రోత్ కమ్లా, అదే తాండ కు చెందిన రజిత తో కలిసి కూలి పని కోసం మెదక్ శుక్రవారం ఉదయం ఇంటి నుండి వెళ్లారు. అయితే కమ్లా భర్త రాత్రి ఇంటికి వెళ్లగా కమ్లా రాలేదు అని పిల్లలు తెలిపారు. దింతో వెంటనే భావమరిది కి ఫోన్ చేసి విషయాన్నీ వివరించి వెతికిన దొరకలేదు. కూలీపని కోసం వెళ్లిన ఆమె పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుండి ఏడుపాయలకు వెళ్లే దారిలో ఉన్న గాలి అనిల్ కుమార్ ఖాళీ స్థలం వెనుక ఓ మహిళను వివస్త్రను చేసి బండ రాయికి కట్టేసి ఉన్న మహిళ ను కమ్లా గా గుర్తించినట్టు తెలిపారు. విషయము తెలిసిన కొల్చారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆపస్మారక స్థితిలో ఉన్న మహిళను మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్, రూరల్ సీఐ జార్జ్, కొల్చారం, పాపన్నపేట ఎస్ఐ లు మహమ్మద్ మోహియొద్దీన్, శ్రీనివాస్ గౌడ్ లు సందర్శించారు. బాధితురాలు భర్త కాట్రోత్ రవి ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇంటినుండి కూలి పని కోసం మెదక్ వెళ్లిన ఆమె ఏడుపాయల వైపు ఎలా వచ్చింది. ఇంత దారుణానికి ఓడి గట్టిన వారు ఎవరై ఉంటారనే కోణంలో సమగ్ర దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీమ్ తో కలిసి పోలీసులు పరిశీలించారు.

# హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం



ఆలయాల్లో ప్రత్యేక పూజలు
భగవత్ కార్యా లో భాగస్వాములు కావాలి
దేశాయిపేట మెట్టు రాములు శర్మ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్11** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్పేట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు తిరుపతిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి సరళ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

## బీసీల రిజర్వేషన్లతో బీసీ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్...........

మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయాల సంస్థ
మాజీ చైర్మన్ చంద్ర గౌడ్..........



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 11:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి జీవో లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ బీసీ ప్రజలను మోసం చేసిందని మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ అన్నారు. శనివారం నాడు ఆయన శివ్వంపేట్ లో విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు జీవో అమలు చేస్తే కోర్టులు కొట్టివేస్తాయని తెలిసినా స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ప్రజలను మోసం చేసిందని అన్నారు. హైకోర్టులో ఈ జీవో చెల్లదు అని తెలిసి కూడా అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయకపోవడంతో ఓడిపోతామనే భయంతో కోట్లు దండుకునే ప్రయత్నంలో భాగంగా బీసీ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నాటక మాడిందని అన్నారు. బీసీ 42 శాతం బిల్లు ప్రవేశపెట్టింది. కేసు వేసింది రెడ్డి సామాజిక వర్గమే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకాలను బీసీ ప్రజలు పసిగడుతున్నారని పేర్కొంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా ఓటమిపాలవుతుందన్న అభిప్రాయం ఆయన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కోర్టు కొట్టి వేస్తుందని తెలిసిన ఈ బిల్లును ప్రవేశ పెట్టడం దారుణం అన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ప్రజలంతా ఐక్యమై కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నామరూపాలు లేకుండా తుద ముట్టించాలని చంద్ర గౌడ్ బీసీ ప్రజలకు పిలుపునిచ్చారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీల తో పెట్టుకుంటే పార్టీ అధోగతి పాలవుతుందని గుర్తు చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నీతి నిజాయితీతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఛీ కొట్టి తిరస్కరిస్తారని మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ పేర్కొన్నారు.

## మూడు లక్షల 50 వేల ఎల్ఓసి అందజేసిన నవీన్ గుప్తా,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 11:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన జంగం రాజు భార్య జంగం జ్యోతి అనారోగ్యంతో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారు,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన నవీన్ గుప్తా,బాధిత కుటుంబానికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో మంజూరి అయిన మూడు లక్షల 50వేల ఎల్ఓసి ని శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా చేతులమీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అడగగానే ఆపదలో ఆదుకొని సహాయం చేసిన ఆవుల రాజిరెడ్డి కి పులిమామిడి నవీన్ గుప్తాకు జంగం రాజు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇసారపు శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు